# 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

తొలి సమయం, ఇల్లందుఏప్రిల్, 04



ఇల్లందు మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో, శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ దండు సారయ్య మాట్లాడుతూ 13వ వార్డు ప్రజలకు శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు.వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు, అదేవిధంగా అవసరమైన వారికి కళ్లద్దాలతో పాటు ఆపరేషన్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఉచిత కంటి వైద్య శిబిరానికి 13వ వార్డు ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్స్ సిబ్బంది, 13వ వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి నాలుగో వార్డు స్వతంత్ర అభ్యర్థి వేముల వెంకట్





తొలి సమయం,ఇల్లందు;ఏప్రిల్, 04

ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ నాలుగో వార్డు స్వతంత్ర అభ్యర్థి వేముల వెంకట్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ పాయం స్వాతి సమక్షంలో ఎమ్మెల్యేను కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరినట్లు వెంకట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సింగరేణి కార్మికుడు మృతి

తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్, 04.

ఎల్లందు మండలంలో విషాదం చోటుచేసుకుంది. గుట్టకిందగుంపు గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు వాసం సుధాకర్ (భద్రయ్య కుమారుడు) శుక్రవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.అందిన సమాచారం ప్రకారం, సుధాకర్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. గుండె నొప్పి వచ్చిన క్షణంలోనే ఆయన మృతిచెందారు.సుధాకర్‌కు రెండు సంవత్సరాల క్రితం (మేకల. ప్రమీల తో )వివాహం ఆయన మృతితో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు దుఃఖసంద్రంలో మునిగిపోయారు.స్థానికులు, సహచర కార్మికులు సుధాకర్ మృతికి సంతాపం తెలిపారు.

# రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్.. అనర్హుల ఏరివేత మొదలైంది

తొలి సమయం డెస్క్ హైదరాబాద్ :

రాష్ట్రంలో ఆదాయ పన్ను చెల్లించేవారి ఆహార భద్రత కార్డులను తొలగించేందుకు కేంద్రం సిద్ధమైంది. లబ్ధిదారుల ఆధార్, పాన్కార్డు వివరాలను ఆదాయ పన్నుశాఖ ద్వారా సేకరించి, వారి ఆర్థిక పరిస్థితులను పరిశీలించి కార్డులను కట్ చేయనుంది.ఖరీదైన వాహనాలు కలిగివున్న వారి రేషన్ కూడాబంద్కానుంది. 83,545 మంది మరణించిన వారికి రేషన్పంపిణీ జరుగుతుండగా.. నిబంధనలకు విరుద్ధంగా రూ.135 కోట్లు ఖర్చు అవుతోంది. పీఎం కిసాన్డేటా ఆధారంగా 52,339 మంది ఆదాయ పన్ను చెల్లిస్తున్నట్టు తేలింది. 5866 మందికి 15 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉండగా రైతు భరోసా ద్వారా ఏటా వీరికి 1.50 లక్షల ఆదాయం మించింది. రాష్ట్రంలో రేషన్కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరుకోగా అందులో ఆహార భద్రత కార్డుల కింద కేంద్రం 99.36 లక్షల కార్డులు మంజూరు చేసి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోంది. ఏటా లక్షల రూపాయలు ఐటీ చెల్లిస్తూ తాము పేదలమని చాలామంది నెలవారీగా ఉచిత బియ్యం తీసుకుంటున్నానే గత రెండేళ్లుగా ఫిర్యాదులు అందుతున్నాయి.





## పేదల ముసుగులో..

రేషన్కార్డు పొందేందుకు ఏడాదికి పట్టణాల్లో రూ.2 లక్షల ఆదాయం, గ్రామాల్లో రూ.1.50 లక్షల ఆదాయంలోపు ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ అందుకు విరుద్ధంగా నెలకు లక్ష రూపాయలు ఆదాయం వచ్చే కుటుంబాలు కూడా నిరుపేదల కింద రేషన్కార్డులు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. వీరంతా రేషన్బియ్యం తినకుండా బ్లాక్మార్కెట్‌లో అమ్ముకుంటున్నట్టు బయటపడింది. ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు తీసుకొచ్చిన పీడీఎస్రైస్నుదర్జాగా పక్కదారి పట్టిస్తున్నారు. ధనవంతులు ప్రభుత్వ రూల్సాటించకుండా పేద కుటుంబాల ముసుగులో నిజమైన లబ్దిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, రుణాలను కాజేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## రేషన్ మాఫియా..

తెలంగాణలో రేషన్కార్డు కలిగివున్న దాదాపు 8 లక్షలకుపైగా కుటుంబాలకు ఏటా రూ.25 లక్షల ఆదాయం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిపై స్థానికంగా ఉండే విపక్ష పార్టీల నేతలు ఫిర్యాదులు చేశారు. వీరంతా ఏటా దాదాపుగా 1.50 లక్షల మెట్రిక్టన్నుల ఉచిత బియ్యం తీసుకుని రేషన్మాఫియాకు ఇస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. ఇంతటితో ఆగకుండా ఆయా సంక్షేమ శాఖలో పలు పథకాలు పొందడంతో పాటు, పిల్లల చదువుల కోసం రుణం తీసుకున్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకోవడంలో ముందు వరుసలో ఉన్నారు. రేషన్బియ్యంతో వచ్చే ఆదాయంతో పాటు ప్రభుత్వ పథకాలు అప్పన్నంగా పొందినట్లు ఆరోపణలున్నాయి.

## అధికారుల నిర్లక్ష్యం

బీఆర్ఎస్పాలనలో అడ్డగోలుగా కార్డులు మంజూరు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ప్రభుత్వంలో కూడా కోటీశ్వరులు రేషన్కార్డులను దర్జాగా పొందారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కున్నవారి ఇంటింటికి వెళ్లి పరిశీలన చేసిన మండలంలోని అధికారులు ముడుపులు ముట్టగానే చేతులు దులుపుకున్నట్లు తేలింది. ఇటీవలే కేంద్ర ఆహార, పంపిణీ శాఖ సహాయ మంత్రి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రంలో 1.40 లక్షల రేషన్కార్డులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. కేంద్రం గుర్తించిన జాబితాను ఇప్పటికే తెలంగాణ పౌరసరఫరాల శాఖకు పంపినట్లు తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా కార్డులు పొందిన వారికి నోటీసులు జారీ చేసి, ఎందుకు తొలగిస్తున్నారో కూడా వివరించాలని పేర్కొంది. దీంతో జిల్లా పౌరసరఫరాల అధికారులు ఆ దిశగానే చర్యలకు సిద్ధమవుతున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం మనందరి బాధ్యత ఒక్కరూ కృషి చేయాలి

**విద్యాసంస్థలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి**

**గంజాయి సాగు చేస్తే రైతు పథకాలు రద్దు,మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 4:

మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారుల తో కలిసి జిల్లాస్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్య లు, మాదకద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదకద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన వాల్‌పోస్టర్‌లు, హ్యాండ్‌బుక్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ముగిసిన సందర్భంలో పరిసరాల్లో ఉన్న పాన్‌షాప్ వంటి వాటిపై నిఘా పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా బహిరంగంగా మద్యం సేవించకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్, మండల వ్యవసాయ అధికారి, వైద్యాధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందిం చాలన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమ యాల్లో తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బార్ లు, వైన్‌షాప్‌లు, ప్రభుత్వ నిర్ధేశిత సమయపాలన పాటించేలా చూడా లన్నారు. బార్ నిర్వహాకులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేసి ప్రతిరోజు ఎప్పుడు మూసివేస్తున్నారో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను వివరించే వీడియోలు, పోస్టర్‌లు ప్రదర్శించాలని, అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్‌లను పోలీస్‌లు, ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద అందుబా టులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. రైస్‌మిల్లులు, ఇటుక బట్టీల వద్ద కార్మిక అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ , ఎస్టి బీసీ మైనార్టీ, సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలలో ప్రత్యేక నిఘా పెట్టి అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థుల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని,జిల్లాలోని రైతులు రహస్యంగా ఏమైనా గంజాయిని సాగు చేస్తే వారికి లభించే రైతు భరోసా, రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించారు, మాదకద్రవ్యాల నిరోధక విభాగం జిల్లాలో పూర్తిస్థాయిలో పనిచేయాలని అందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, డిఅడేక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం స్థలం పరిశీలన సేకరణ చేయాలని సూచించారు,జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాలలో ఉన్నటువంటి మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మహబూబాబాద్, తొర్రూరు కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, ఎక్సైస్ సూపరెంటెంట్ కిరణ్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు



# దేశంలో రోల్ మోడల్‌గా పేద ప్రజల సంక్షేమం

**--అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ అమలు**

**పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్**

**రైతు సంక్షేమం, అణగారిన వర్గాల,అభివృద్ధి, విద్య, వైద్యం సంక్షేమంపై అధిక నిధులు కేటాయిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం**

**శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**

తొలి సమయం, మహబూబాబాద్ ఏప్రిల్ 4



క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుకు పకడ్బందీ చర్యలు,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,శనివారం మహబూబాబాద్ పట్టణంలోని బాలాజీ గార్డెన్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి, సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ లోని ఇందిరమ్మ ప్రభుత్వం అని, గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గడ్డి మందు ద్వారా క్షణిక ఆవేశంతో అనేకమంది యువత ప్రజలు చనిపోయారని అట్టి మందును బ్యాన్ చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి, గ్రామాలు పట్టణాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,మహబూబాబాద్ నియోజకవర్గంలోని (92) మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రజలకు మంజూరు అయిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, సన్న బియ్యం పథకం ద్వారా ఏప్రిల్, మే, జూన్, మూడు నెలలకు సంబంధించి జిల్లాలోని (558) రేషన్ షాపుల ద్వారా, 2,77,973, మంది కార్డుదారులకు, 15, 734,361 మెట్రిక్ టన్నులు ఏప్రిల్ నెలలో ఒకటేసారి 8,22,548 మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, నియోజకవర్గంలోని 190 రేషన్ దుకాణాల ద్వారా, 1,02,867, కార్డుదారులకు, 3,07,846 లబ్ధిదారులకు, 23,531,1.1100 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, పట్టణ స్థాయిలలో గ్రామసభలు నిర్వహించి షెడ్యూలు ప్రకారం రైతుల సంక్షేమం పేద ప్రజల కు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న రకాలకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి 2 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు మంజూరు తదితర అనేక పథకాలు, ప్రవేశపెట్టి నిధులు కేటాయిస్తూ క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులందరికీ అందించడం జరుగుతుందన్నారు, పట్టణంలోని వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గడ్డి మందు నివారణకు మహబూబాబాద్ శాసనసభ్యులు చర్యలు తీసుకోవడం ఆ మందును ప్రభుత్వం బ్యాన్ చేయడం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి వారి అభ్యున్నతికి కృషి చేయడం కోసం జిల్లా యంత్రాంగం ఎప్పుడు ముందుంటుందని, సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు, ఈ సమావేశంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సంబంధిత సర్పంచులు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.